వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

# ఆంగ్లభాష ప్రాబల్యంతో దేశంలోని మాతృభాషలకు ముప్పు

## హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి




కీర్తి పురస్కారగ్రహీతలతో ఎన్వీఎస్ రెడ్డి, తంగెడ కిషన్‌రావు, భట్టురమేష్, రింగురామమూర్తి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 20 ప్రభాతవార్త :** ప్రపంచీకరణతో ఆంగ్లభాషను మాత్రమే ఉన్నతభాషగా పరిగణించడం వల్ల భారతీయ మాతృభాషలు 40శాతం అంతరించే ప్రమాద పుంటుచుల్లో ఉన్నాయని హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022 సంవత్సరానికిగాను బుధవారం 23మందికి అందిస్తున్న కీర్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై దేశంలోని మాతృభాషలను చిన్న చూపు చూడడం వల్ల ఆయా జాతుల భాషా, సాహిత్యం, సంస్కృతి కునారిల్లు తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. విశ్వవిద్యాల యం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో తెలుగుభాషా, సంస్కృతి, లలితకళల సమాహారంగా సర్వదా వాటి మహోన్నతికోసం అహర్నిశలు పనిచేస్తున్న తెలుగు విశ్వ విద్యాలయం ప్రతీయేడాది సాహిత్య ప్రక్రియలలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నిష్ణాతులను సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. ముం దుగా సభకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ స్వాగతం పలుకగా, విస్తరణ విభాగం ఇన్‌చార్జ్ రింగురామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 46మందిని కీర్తి పురస్కారాల గ్రహీ తలుగా ఎంపిక చేయగా బుధవారం 23మంది సాహితీ ప్రముఖులు పి. శ్రీహరిదాసు-ఆధ్యాత్మిక సాహిత్యం; ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి-ప్రాచీన సాహిత్యం; దాట్ల దేవదానంరాజు-సృజనాత్మక సాహిత్యం; జాలాది రత్నసుధీర్-కాల్పనిక సాహిత్యం; డా. జి.వి.రత్నాకర్-అనువాద సాహిత్యం; డా. గుర్రం సీతారాములు-అనువాదం; షేక్ మహబూబ్‌జాన్- బాలసాహిత్యం; డా. పెరుగు రామకృష్ణ-వచన కవిత; తగుళ్ళ గోపాల్-వచన కవిత... యువకవి; ఎన్వీ రఘువీర్ ప్రతాప్-తెలుగు గజల్; మేడిచర్ల ప్రభాకర్‌రావు-పద్యరచన; డా. కె.బాలస్వామి-పద్యరచన; చొప్పదండి సుధాకర్-కథ; దురికి మోహనరావు-హాస్యరచన; కల్వకోట వెంకట సంతోష్‌బాబు-జీవితచరిత్ర; దాస్యం సేనాధిపతి-వివిధ ప్రక్రియలు; ఆకెళ్ళ శివప్రసాద్-ఉత్తమ నాటకరచయిత; డా. పాటిబండ్ల రామమోహన రావు- జనరంజక విజ్ఞానం; డా. సి.శ్రీనివాస రాజు-పరిశోధన; డా. బుర్రా మధుసూదన్‌రెడ్డి (పత్రికారచన); ఆచార్య ఎం.గోనానాయక్-భాష; ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు- సాహిత్య విమర్శ; డా. జి.రఘురామశర్మ-అవధానంలకు పలువురు పేర్లమీద నెలకొల్పిన స్మారక కీర్తిపురస్కారాలను, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

Date: 21/03/2024, Edition: Hyderabad Main(Hyderabad Main.), Page: 6
Source : https://epaper.vaartha.com/